www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 17 జనవరి 2023

హరిదాసు కు ఘన సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కట్టమూరులో సోమవారం హరిదాసును గ్రామ స్తులం దరూ సన్మానించారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లా జగన్నాధ పురానికి చెందిన కోనపాకల శ్రీనివాసరావు ధనుర్మాసం నెల రోజులపాటు కట్టమూరులో హరి నామ సంకీర్తన నిర్వహించారు. సోమవారం దబ్బల దిబ్బ వీధి రామాలయంలో గ్రామస్తులు హరిదాసును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి నగదును అందజేశారు. కార్యక్రమంలో ఆట్ల తాతారావు, వీర రాఘవులు,ఆకుల దొరబాబు, పెద్దింటి నరసింహాచార్యులు, శివుడు గోవిందు, మేడిది శ్రీనివాస్, అడపా బోరయ్య, మాదిరెడ్డి

రూ.250 కోట్లు పైనే...

- చేతులు మారిన సొమ్ము - యథేచ్ఛగా పందేలు, జూదాలు
- జిల్లా వ్యాప్తంగా 200 పైనే బరుల్లో నిర్వహణ- కన్నెత్తి చూడని పోలీసులు

నిరసంతరాయంగా సాగిన తాళ్లరేవు మండలం జార్జిపేట రాష్ట్రస్థాయి బరిలో ప్రేక్షక సమూహం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

జిల్లా పోలీసు ఉన్నతాధికారుల హెచ్చరికలను పక్కన పెట్టి అడ్డూ అదుపూ లేకుండా జూదరులు పండుగ మూడు రోజులూ కోడిపందేలు, గుండాటలలో రెచ్చిపోయారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో 200 పైనే బరుల్లో పందేలు సాగాయి. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల్లో కోళ్ల ద్వారా రూ.కోట్లలో సొమ్ములు చేతులు మారాయి. సంప్రదాయానికి భిన్నంగా కత్తులు కట్టిన నిర్వాహకులు కోళ్ల రక్తంతో బరులను తడిపేశారు. మొత్తంగా ఈ ఏడాది రూ.250 కోట్లు పైనే సొమ్ములు చేతులు మారినట్లు అంచనా. మరోవైపు కొన్ని చోట్ల భారీస్థాయిలో పోలీసులకు ముడుపులు అందాయని ప్రచారం జరిగింది.

జిల్లాలో ఈసారి కూడా జూదాలు, కోడి పందేలు ఇష్టారాజ్యంగా జరిగాయి. పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా బరులు వద్దే మద్యం అమ్మకాలు నిర్వహించారు. లక్షలాది రూపాయలకు వేలంపాట పాడుకుని మరీ బరితెగించారు. ఒక్కో బరి వద్ద రోజుకి 20 రౌండ్లలో కోడి పందేలు నిర్వహించారు. ఒక్కో రౌండ్ కు చిన్న బరుల్లో రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు, పెద్ద బరుల్లో రూ.5 నుంచి 20 లక్షలు, రాష్ట్ర స్థాయి బరుల్లో రూ.50 లక్షల నుంచి రూ.2కోట్లు పందేలు జరిగాయని అంచనా.

కాకినాడ రూరల్ వలసపాకల, తాళ్లరేవు మండలంలో జార్జిపేట, జగ్గంపేట మండలం రామవరంలలో ఏర్పాటైన రాష్ట్ర స్థాయి బరుల్లో భారీస్థాయిలో పందేలు, గుండాట పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భీమవరం, కోనసీమ జిల్లా, హైదరాబాద్, బెంగుళూరు, తిరుపతి, వైజాగ్ తదితర ప్రాంతాల నుంచి ఇక్కడ పాల్గొనేందుకు వచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాకినాడ రూరల్, తాళ్లరేవు బరుల వద్దకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, సినీనటులు హాజరై పందేల్లో పాల్గొన్నారు. విఐపీ గ్యాలరీలను ఏర్పాటు చేయడంతో పలువురు ప్రముఖులు మూడు రోజులూ వచ్చారు. ప్రముఖ సినీ హీరో రవితేజకు చెందిన పొలాల్లో జగ్గంపేట మండలం రామవరంలో ఏర్పాటుచేసిన బరిలో జోరుగా పేకాట నిర్వహించగా పెద్ద మొత్తంలో సొమ్ములు చేతులు మారినట్లు తెలుస్తోంది. పెద్ద పెద్ద బడా బాబులు ఈ జూదంలో పాల్గొన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా రూ.20 కోట్లు పైనే వ్యాపారం జరిగిందని సమాచారం. రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా నియోజక వర్గంలోనూ నిబంధనలు అతిక్రమించి భారీగా పందేలు, జూదాలు నిర్వహిం చారు. ఎస్.అన్నవరం, సూరవరం, తేటగుంట, కోటనందూరు తదితర గ్రామాల్లో యథేచ్ఛగా జరిగాయి. కాకినాడ రూరల్, పిఠాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దాపురంలలో ఒక్కో నియోజకవర్గంలో 20 నుంచి 30 ప్రాంతాల్లో పందేలు, జూదాలు జోరుగా జరిగాయి.

ఫలించని పోలీసుల హెచ్చరికలు

పోలీసుల హెచ్చరికలను లెక్కచేయకుండా పందెం రాయుళ్లు తమ జూదా లను నిర్వహించారు. ఎక్కడికక్కడ కట్టడి చేసే ప్రయత్నాలు చేసినా ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ల నడుమ చూసీ చూడనట్లు వదిలేయాల్సి వచ్చింది. దీంతో భారీగానే సొమ్ములు చేతులు మారాయి. అటువైపు కన్నెత్తి చూడకుండా అధికార పార్టీ నేతలే స్వయంగా పోలీసులు భారీ స్థాయిలో ముడుపులు అందజేసినట్లు ప్రచారం జరిగింది. రూ. లక్షల్లోనే స్టేషన్ల వారీగా ముడుపులు పంపించడంతోనే యథేచ్ఛగా పందేలు సాగాయని పలువురు చర్చించు కున్నారు. అయితే చివరి రోజున చిన్న చిన్న బరులను మాత్రం అడ్డుకున్నారు. అది, సోమవారాల్లో తాళ్లరేవు మండలం పటవల, జి.వేమవరం, సుంకర పాలెం, ఉప్పంగల, కాకినాడ రూరల్ కొవ్వూరు, తిమ్మాపురం, కోప్పవరం, గోడారిగుంట, సర్పవరం, తుని టౌన్, మండలంలోని రేఖవాని పాలెం, శంఖ వరం మండలం నెల్లిపూడి, కత్తిపూడి, పెదపూడి మండలం సంపర, కరకుదురు, ప్రత్తిపాడు మండలం ధర్మవరం, వొమ్మంగి, ఉత్తరకంచి, కరప మండలం గురజానాపల్లి,పెనుగుదురు, రౌతులపూడి మండలం అన్నవరం తదితర ప్రాంతాల్లో దాడులు చేసి గుండాట,పేకాట శిబిరాలను అడ్డుకున్నారు.

సామాన్యుల జేబులు గుల్ల

సంక్రాంతి పండగ నేపథ్యంలో సామాన్య ప్రజానీకం తమ జేబులను గుల్ల చేసుకున్నారు. ఆయా శిబిరాల వద్ద గుండాట, పేకాటల వద్ద పోటీపడి మరీ జూదాల్లో పాల్గొన్నారు. వారి బలహీనతలను ఆసరాగా చేసుకుని జూదాల నిర్వాహకులు రేయింబవళ్లు ఆటలు కొనసాగించారు. కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పలువురు ఈ పండగ పుణ్యాన సొమ్ములను కోల్పోవాల్సి వచ్చింది.

తాళ్లరేవు మండలంలో చినవలసల గ్రామంలో...

వేట్లపాలెం కోడి పందెల్లో పాల్గొన్న హౌసింగ్ చైర్మన్ దవులూరి దొరబాబు

తాళ్లరేవు మండలంలో కోడి పందేలు తిలకిస్తున్న దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ

కత్తులు దూసిన కోళ్లు

ప్రజాశక్తి- తాళ్లరేవు

. కోడిపందాలు జోరు కొనసాగింది. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు కోట్ల పందాలతో ముగిశాయి. తాళ్ళరేవు మండలంలో జార్జి పేట ప్రధాన బరిలో మొదటి రోజు 22, రెండవ రోజు 21, మూడవ రోజు 21 వెరసి 64 పందాలు జరుగగా అధికారికంగా మూడు కోట్ల రూ.78 లక్షలు చేతులు మారాయి. అనధికారికంగా మరో మూడు కోట్లు బయట పందాలు జరిగాయి. సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసిన జార్జిపేట ప్రధాన బరిలో విజయవాడ నుంచి బౌన్సర్లను తీసుకువచ్చి సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. జార్జిపేట ప్రధాన బరి వద్ద పోలీసులు మచ్చుకైనా కానరాకపోవడం గమనార్హం. మొదటి రోజు సాధారణ పందాలు నిర్వహించినా, ఆఖరి రోజు మొదటి పందెం రూ.25 లక్షలకు నిర్వహించారు. ఆ పందెం కాకినాడకు చెందిన దొరబాబు టీమ్ గెలిచి బుల్లెట్‌ను కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో మూడు రోజులకు 33 పందాలు గెలిచిన గబ్బర్‌సింగ్‌కు చెందిన ఆర్.ఆర్.ఆర్. టీం ఇన్నోవా కారును సొంతం చేసుకుంది. కండ పట్టిన, బలం గా తయారుచేసిన పందెం కోడి ఒడిపోగానే కోసగా మారి ఫ్రై అయింది. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోయినా ప్రాంతంలో పోలీసులు దాడి చేసి టెంట్లు ధ్వంసం చేసిన, పోలీసులు వెళ్లిపోయిన వెనకాల గుండాట రాయుళ్ల మళ్లీ టెంట్లు వేసి రహస్యంగా గుండాటలు నిర్వహించారు.

తాళ్లరేవు మండలంలో ఓ బరిలో తలపడుతున్న కోడిపుంజులు

పందెలో ఓడి కోసకు సిద్ధమైన కోడి

గుండాటపై ఉక్కుపాదం..

వేట్లపాలెంలో గుండాట శిబిరాన్ని ధ్వంసం చేస్తున్న ఎస్ ఐ సునీత

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈ ఏడాది సంక్రాంతి ఉత్సవాల్లో గుండాట నిర్వహణపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. దానితో జూద క్రీడల నిర్వాహకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. మినహా సంక్రాంతి ఉత్సవాలు ఆనందోత్సవాలతో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏట సంక్రాంతి ఉత్సవాల్లో భోగి పండుగ మొదలు కనుమ పండుగ వరకు చివరి దశలో కోడిపందాలు గుండాట్లకు పోలీసు అధికారుల నుంచి అనుమతి రాగ ఆయా క్రీడలను నిర్వాహకులు భారీ ఏర్పాట్ల మధ్య నిర్వహించుకోవడం పరిపాటిగా మారుతూ వచ్చింది. అయితే ఈ ఏడాది సంక్రాంతి ఉత్సవాలకు కేవలం కోడిపందాలు మాత్రం అనుమతినిస్తూ గుండాట్లకు ప్రభుత్వం నో చెప్పింది. అయినప్పటికీ భోగి పండుగ రోజు అయిన శనివారం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు నిర్వాహకులు ప్రజాప్రతినిధుల సహకారంతో పోలీసు ఉన్నతాధికారుల వద్ద గుండాట నిర్వహణకు అనుమతి కోసం వేడుకుంటూ వచ్చారు. అయినప్పటికీ జిల్లా పోలీస్ యంత్రాంగం గుండాట నిర్వహణకు నో చెప్పడంతో పలుచోట్ల అనాధికారికంగా గుండాట నిర్వహణను కొనసాగించేందుకు ప్రయత్నించారు. అయితే జిల్లా ఎస్‌పి ఎం రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు అన్ని డివిజన్లో పోలీస్ అధికారుల పర్యవేక్షణలో కోడిపందాల శిబిరాల వద్ద నిఘా పెట్టారు. ఆ క్రమంలో అనధికారికంగా నిర్వహిస్తున్న గుండాట శిబిరాలను పోలీసులు ధ్వంసం చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేసుకుంటూ వచ్చారు. ఈ క్రమంలోనే సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో కోడి పందాలను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు దంపతులు పందాలను తిలకించారు. కోడిపందాల వద్ద నిర్వహిస్తున్న గుండాట శిబిరాలపై స్థానిక సీఐ కె.దుర్గాప్రసాద్ నాయకత్వంలో ఎస్ఐ టి సునీత సిబ్బంది విస్తృత దాడులు జరిపి గుండాట నిర్వహణకు వినియోగిస్తున్న నెంబర్ బోర్డులను ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుని నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. అలాగే సామర్లకోట మండల పరిధిలో జిల్లా అడిషనల్ ఎస్‌పి మొగలి వెంకటేశ్వరావు నేతత్వంలో ప్రత్యేక బృందాలు కోడిపందాలు శిబిరాలు సందర్శించి గుండాటలు నిర్వహించకుండా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

ఆదాయానికి గండి కొట్టారంటూ నిర్వాహకుల ఆవేదన :

ప్రతి ఏటా సంక్రాంతి ఉత్సవాల్లో కోడిపందాలతో పాటు గుండాటకు మూడు రోజులు పాటు అనుమతిస్తురాగా ఈ ఏడాది గుండాటలను నిషేధించడం పట్ల నిర్వాహకులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. కోడి పందేలతోపాటు గుండాటలకు అనుమతినిస్తేనే నిర్వాహకులు ఎవరైనా ఆదాయాన్ని చూడగ లరని వారన్నారు. వాస్తవానికి గుండా తలపై వచ్చిన ఆదాయాన్ని కోడిపందాల నిర్వహణకు సంబంధించి ఇతర ఖర్చులకు ఖర్చు చేసే అవకాశం ఉంటుందని గుండాటలు లేని కోడిపందాలు ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా పోలీసు యంత్రాంగం తీరుతో నిర్వాహకులు తీవ్రంగా నష్టపోయినట్టు వాపోతున్నారు. ఏది ఏమైనా గతంలో ఎన్నడూ లేని విధంగా జూద క్రీడల్లో ఒకటైన గుండాట నిషేధానికి జిల్లా పోలీస్ యంత్రాంగం చూపిన చొరవ అభినందనీయమని ప్రజలు అంటున్నారు.

తుని, కోటనందూరు పరిధిలో 30 మంది అరెస్టు

కోటనందూరు : సంక్రాంతి పర్వదినాన పురస్కరించుకుని కోడిపందాలు, గుండాట నిర్వహి స్తున్న 16 మంది అరెస్టు చేసినట్టు తుని పట్టణ సిఐ నాగ దుర్గారావు తెలి పారు. తుని పట్టణ పరిధిలో ఉప్పరిగుడం సమీపంలో కోడిపందాలు గుండాట నిర్వహిస్తున్నట్టుగా వచ్చిన సమాచారం మేరకు దాడి చేయగా 16 మందిని అరెస్ట్ చేసి 10 కేసులు నమోదు చేసి, 12 కోళ్లు, 12 కోడి కత్తులు స్వాధీనం పరుచుకున్నామని అన్నారు. ఈ దాడిలో తుని పట్టణ ఎస్ఐలు ఏ, సతీష్, సిహెచ్ గోపాల్ కృష్ణ పాల్గొన్నారు. కోటనందూరు మండలంలో డిఎస్‌పి క్రైం రాంబాబు, సిఐ సన్యాసిరావుల ఎస్ఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో కోడిపందేలు, గుండాటలపై దాడులు నిర్వహించి 14మందిని అరెస్టు చేసి, ఆరు కోళ్లు, ఆరు కత్తులు, స్వాధీనం చేసుకున్నారు.

పెద్దాపురం మండలంలో 12 మంది అరెస్టు

పెద్దాపురం సిఐ షేక్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో ఎస్ఐ వి సురేష్ పర్యవేక్షణలో పోలీసులు పెద్దాపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న గుండాటల శిబిరాలపై దాడులు నిర్వహించి గుండాట బోర్డులు స్వాధీనం చేసుకుని 12మందిని అరెస్టు చేశారు. మండల పరిధిలోని రాయ భూపాలపట్నం, ఆర్బి కొత్తూరు, దివిలి, చంద్రమాంపల్లి, గుడివాడ, కట్టమూరు గ్రామాల్లో ఈ దాడులు జరిగాయి. **ఏలేశ్వరం** మండలంలోని మారుమూల గ్రామాల్లో రహస్యంగా నిర్వహిస్తున్న కోడిపందాలపై ఏలేశ్వరం ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం దాడులు చేపట్టారు. తిరుమాలి, జె.అన్నవరం, పేరవరం సిరిపురం గ్రామాల్లో దాడులు నిర్వహించి గుండాట బోర్డులను ధ్వంసం, టెంట్లు తొలగించి పలువురుపై కేసులు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఏఎస్ఐ సుబ్బిరెడ్డి, కానిస్టేబుల్ సుకుమార్, లోవరాజు బ్రహ్మానందం, వెంకటరమణ పాల్గొన్నారు.

కోటనందూరులో గుండాట బోర్డును తొలగిస్తున్న పోలీసులు

సిఐపై రాజకీయ నాయకుడి ఎదురుదాడి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ పరిధిలో నిర్వహించే కోడిపందాలకు ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మను ముఖ్య అతిథిగా పిలిచారు. అయితే రెండవ రోజు పోలీసులు బరులపై దాడులు దిగడంతో కాకినాడరూరల్ పరిధిలో సిఐ దాడి చేయబోగా నిర్వాహకులు, ఒక ప్రముఖ నాయకుడు ఆయనపై ఎదురు దాడికి పాల్పడినట్టు సమాచారం.

ఏలేశ్వరం మండలం గుండాట బోర్డును తొలగిస్తున్న పోలీసులు

తుని పరిధిలో గుండాట బోర్డును తొలగిస్తున్న పోలీసులు

కార్టూ'నిజం'



సంక్రాంతి విజేతలకు బహుమతులు

పెద్దాపురంలో బహుమతులు అందజేస్తున్న చైర్పర్సన్ తులసి మంగతాయారు

ప్రజాశక్తి - పెద్దాపురం

డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, పిఎన్ఎంల ఆధ్వర్యంలో పెద్దాపురంలో సంక్రాంతి ఆటల పోటీలు ఘనంగా జరిగాయి. నువ్వులగుంట వీధి, వరహా లయ్య పేట సత్తెమ్మ పేట, శోభ థియేటర్ సెంటర్, సుందరయ్య కాలనీలలో ముగ్గుల పోటీలు, స్లో సైక్లింగ్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, కుండ కొట్టుట, బెలూన్స్, చెస్ ఆటల పోటీలు నిర్వహించారు. నువ్వుల గుంట వీధి భగత్ సింగ్ సెంటర్‌లో, వరహాలయ్యపేట సెంటర్‌లో జరిగిన బహుమతి ప్రదానో త్సవ సభల్లో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నీలంశెట్టి అమ్మాజీ, 14వ వార్డ్ కౌన్సిలర్ తాటి కొండ వెంకటలక్ష్మి,సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథంలు ముఖ్య అతిథులుగా పాల్గొని సంక్రాంతిలో ప్రజా సంస్కృతిని, ప్రజా హితాన్ని, సమష్టి తత్వాన్ని పెంపొందించే ప్రజా సాంస్కృతిక కళారూపాల వికాసాన్ని పెంపొందించ వలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సభల్లో కూనిరెడ్డి రవికుమార్,మండవిల్లి భాస్కరరావు,గుణ్ణం సూరిబాబు, ఏడుకొండలు, షేక్ లాలు, తమడపు బాబురావు,ముర్రి వీర్రాజు, గండి తాతారావు, కూనిరెడ్డి అరుణ, దాసరి త్రినాథ్, నువ్వుల బన్నీ, ప్రసాద్, దుంగల శ్యామ్ కుమార్ ప్రసంగించారు. ఈ సభలో ముగ్గులు పోటీలో విజేతలైన కె.రాణి, నాగలక్ష్మి, దుంగల సత్యరజిని, స్లోసైకిలింగ్‌లో విజేతలు కరక రాజు, హేమంత్, మ్యూజికల్ చైర్స్‌లో విజేతలైన డిఅఖిల, నాగలక్ష్మి, లత తదితరులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డి.కష్ణ, ఆర్ వీర్రాజు, రొంగల సుబ్బలక్ష్మి, కూనిరెడ్డి అరుణ, కె.అప్పన్న, డి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

కోటనందూరు : మండలంలోని ఎల్‌డి పేట గ్రామంలో ఏలేటి కపానందం సమక్షంలో ముగ్గుల ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు తన సొంత నిధులతో బహుమతులను అందజేశారు. అప్పలరాజుపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ నల్లమిల్లి గోవిందు ఆధ్వర్యంలో, బిళ్ళమందూరులో ఎంపిపి ఎల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కబడ్డీ పలు క్రీడా పోటీలు నిర్వహించారు. అల్లిపూడి గ్రామంలో మండల కన్వీనర్ చింతకాయల చిన్నబాబు ఆధ్వర్యంలో సంప్రదాయ నత్య ప్రదర్శన నిర్వహించారు. **సామర్లకోట రూరల్** మండలం మాధవపట్నం జమునా నగర్ కాలనీలో అంగర లక్ష్మి కాంతం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కన్వీనర్ అంగర గోపాల కృష్ణ ఆధ్వ ర్యంలో సంక్రాంతి పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సదర్భంగా బాలమందిరంలో జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు బొమ్మల కొలువు, గొబ్బెమ్మలు, పిల్లలకు భోగిపళ్లు పోయడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా బాల మందిరం నిర్వహించిన ముగ్గుల పోటీలు, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు ముఖ్య అతిథిగా హాజరైన పి.దీప్తి రవివెంకట పవన్ బహుమతులు అందజేశారు.

డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సామర్లకోట పట్టణంలోని స్థానిక గాంధీనగర్, చిన్న వీధి ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలకు మ్యూజికల్ సైన్ స్పూన్ అండ్ లెమన్, మహిళలకు ముగ్గుల పోటీలు, కుండ కొట్టు గిఫ్ట్ కొట్టు ఆటల పోటీలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) మహిళ సంఘం ఐద్వా ఆధ్వర్యంలోని సంక్రాంతి ఆటల పోటీలను సోమవారం నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి, డివైఎఫ్ఐ నాయకులు దారబాని సింహాచలాలు మాట్లాడుతూ డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ ఆటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. టి నాగమణి, సత్య, యువజన సంఘం నాయకులు సయ్యపరెడ్డి యువరాజు, దారబాని సింహాచలం, బాలం హరి, సాయి గణేష్,బాలం సత్తిబాబు ఆయా ప్రాంతాల మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

సామర్లకోటలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు

సామర్లకోట బాలమందిరంలో విజేతలకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

కోటలో వందే భారత్ రైలు సందడి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సికింద్రాబాద్ - విశాఖ - సికింద్రాబాద్ ల మధ్య నూతనంగా ప్రవేశపెట్టి ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు సామర్లకోటలో సందడి చేసింది. ఆదివారం రాత్రి సామర్లకోట చేరుకున్న రైలుకు మాజీ మంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొని స్వాగతం పలికారు. నూతన రైలు ను చూడడానికి జనం అధిక సంఖ్యలో రావడం తో స్టేషన్ కిక్కిరిసి పోయింది. ఎమ్మెల్యే రాజప్ప, టీడీపీనాయకులు రైలు ఎక్కి కొంతపసేటికి దిగారు . ఈ సందర్భంగా నాయకులను స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే బాబు, కాకినాడ ఐఆర్‌టీఎస్ ఏరియా ఆఫీసర్ డీ.వినయ్‌కాంత్, అసిస్టెంట్ డివి జనల్ ఇంజనీర్ బి.శివ ప్రసాద్, స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, లోవరాజు, రామ సుబ్బారావు, డీ సాయి శంకర్, చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ రామకష్ణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి.గిరి, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

రైలు లో ఎంఎల్ఎ రాజప్పకు స్వాగతం పలికిన రైల్వే అధికారి

మిస్టర్ ఇండియాగా విజయం సాధించిన రాజేష్

మిస్టర్ ఇండియాగా పెద్దాపురం యువకుడు రాజేష్

ప్రజాశక్తి - పెద్దాపురం

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో వెస్ట్ బెంగాల్ బాడీ బిల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 57 వ జాతీయస్థాయి బాడీ బిల్డింగ్- 2023 పోటీల్లో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన దేపాటి రాజేష్ 65 కేజీల విభాగంలో మిస్టర్ ఇండియా గా బంగారు పతకం సాధించాడు. అలాగే ఓవరాల్ ఛాంపియన్షిప్ పోటీలో రన్నరప్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా పెద్దాపురం ఫేస్‌బుక్ బృంద సభ్యులు పెదిరెడ్డి నరేష్, వంగలపూడి శివకృష్ణ, నవీన్ నాని, సత్య ప్రశాంత్, లక్ష్మణ్ దివాకర్, నెల్లూరి హర్ష రాజేష్ ను అభినందించారు.

కోటనందూరు మండలం ములగపూడి జడ్‌పి స్కూలక్ష కలిసిన పూర్వ విద్యార్థులు

ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కోటనందూరు

రౌతులపూడి మండలం ములగపూడి జడ్‌పి హై స్కూల్లో1991 పదవ తరగతి విద్యార్థులు సోమవారం నాడు నాడు పూర్వ విద్యార్థుల అపు రూప ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలనాటి బాల్య స్నేహితులను కలుసుకోవడం మధురానుభూతినిచ్చిందని ఎల్ఐసి ఉద్యోగ సంఘాల యూనియన్ నాయకులు కెఎన్‌వి సత్యనారాయణ అన్నారు. కాలంతో పాటు పరుగులెడుతున్న తరుణంలో ఉద్యోగం వ్యాపారం వ్యవసాయము మరియు ఇతర రంగాలలో జీవనం సాగిస్తున్నాము. చిన్ననాటి స్నేహితులు అందరమూ కలుసుకోవడం ఆనందం ఇచ్చిందని అన్నారు. చదివిన పాఠశాలను చూసి ఆ యొక్క జ్ఞాపకాలను స్మరించుకుంటూ సంతోషాల్లో మునిగి తేలారు. కార్యక్రమంలో అయితా నాగేశ్వరరావు, పంపనా శ్రీనివాసరావు, ఆర్. వీర వెంకట సత్యనారాయణ, ఎరకయ్య కాపు, ఈగల రమేష్, పాలమూరు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దర్శనానికి వచ్చిన ఎమ్‌ఎల్‌సి తోట త్రిమూర్తులు తదితరులు

గనిపోతురాజుకు ఎంఎల్‌సి తోట పూజలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండలంలోని కేశవరం గ్రామంలో గని పోతురాజు స్వామిని ఎమ్‌ఎల్‌సి తోట త్రిమూర్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మంగళవారం జరగనున్న తీర్థ మహోత్సవానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం దేవస్థానం, వైసిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్లను ఎమ్‌ఎల్‌సి తోట ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వుండమట్ల శ్రీనివాసు, మండల ఆర్‌బికె ఛైర్మన్ అన్నందేవుల చంద్రరావు, తుపాకుల ప్రసన్నకుమార్, ఆలయ ఇఒ అన్నందేవుల శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించగా రూరల్ ఎస్‌ఐ బళ్ల శివ కష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముగిసిన కోడి పందేలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలో చెయ్యేరు, గెద్దనపల్లి, మొక్కల తిప్ప, వేట్లపాలెం, లైట్ హౌస్ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ మూడు రోజుల పాటు సాంప్రదాయ కోడి పందేలు జరిగాయి. ముమ్మిడివరం సిఐ జానకిరామ్ ఆదేశాల మేరకు కాట్రేనికోన ఎస్‌ఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయి. చివరి వరకూ గుండాట, పేకాటలకు అవకాశం కల్పించకుండా పోలీసులు ఉక్కుపాదం మోపారు. దీంతో నిర్వాహకుల ఆశలు అడి ఆశలయ్యాయి. కోడి పందేల కంటే వాటి అనుసరించి నిర్వహించే గుండాటలకే అధిక ఆదాయం వస్తుందని భావించిన నిర్వాహకుల నిరాశమిగిలింది. ఈ సంక్రాంతికి నిర్వహించిన కోడిపందేలు ప్రశాంతంగా ముగియటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఫోటో ఉంది వాడగలరు.

జూదాలు నిర్వహిస్తున్న 16 మంది అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లపూడి

సంక్రాంతి పండగని పురస్కరించుకుని మండల పరిధిలో కోడిపందేలు, గుండాట నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి 16 మందిని అరెస్టు చేసినట్లు తాళ్లపూడి ఎస్‌ఐ కెవి.రమణ తెలిపారు. కోడి పందేలు నిర్వహిస్తున్న బరుల వద్ద కేసులు నమోదు చేసి 13 మందిని, రెండు గుండాట బోర్డులపై కేసును నమోదు చేసి మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

కొరవడిన నిఘా

పిఠాపురం వద్ద చెక్ పోస్ట్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయం నానాటికీ తగ్గుతూ వస్తుంది. సిబ్బంది కొరత, ఇతర కారణాల వలన చెక్ పోస్టులపై పర్యవేక్షణ కొరవడిం దనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం గతంలో చెక్ పోస్టులపై నిఘా కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేసినా సర్కారు పట్టించుకోవడం లేదు. జిల్లాలో కాకినాడ అర్బన్, కరప, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం ప్రాంతాల్లో 9 వ్యవసాయ మార్కెట్ కమిటీలున్నాయి. సామర్లకోట మినహా 16 చోట్ల చెక్ పోస్టులు పని చేస్తున్నాయి.

తనిఖీ కేంద్రాల్లో నిఘా ఏదీ?

వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు వీటి ద్వారా వెళుతుంటే వాటికి సంబంధించిన మార్కెట్ సెస్ చెల్లించారా లేదా అనేది ఇక్కడ ఉండే సిబ్బంది తనిఖీ చేయాల్సి ఉంది.ఒక వేళ సెస్ తక్కువగా చెల్లించి ఉంటే ఆ వాహనా లను నిలిపి, మిగిలిన మొత్తాన్ని వసూలు చేయాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తనిఖీల ద్వారా వచ్చే ఆదాయమే చాలా కీలక మైనది. అయితే పలు చోట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొన్ని చోట్ల పలు వాహనాలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నట్లు, మరి కొన్నిచోట్ల వాహనాలను తనిఖీలు చేసినా సొమ్ములకు అలవాటుపడి వదిలేస్తున్నారనే విమర్శలు, మరోవైపు పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు మార్కెట్ కమిటీల అధికారులపై వినిపిస్తున్నాయి.

కార్యరూపం దాల్చని ప్రతిపాదన

వ్యవసాయ మార్కెట్ యార్డులతో పాటు చెక్ పోస్టుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక జిల్లా అధికారులు గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. ప్రభుత్వం కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని భావించింది. అయితే ప్రతిపాదన చేసి రెండేళ్లు కావస్తున్నా నేటికీ ఆచరణ సాధ్యం కాలేదు. కాగా చెక్ పోస్టుల వద్ద చెప్పిందే లెక్క అన్నట్లుగా వ్యవహారం సాగుతోంది. నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తే ఏయే వాహనాలు వెళుతున్నాయో, సిబ్బందిపై పర్యవేక్షణ కూడా చేయొచ్చు. వారు పారదర్శకంగా పని చేసే వీలు ఏర్పడుతుంది.

ఏఎంసీలకు ఆదాయాన్ని సమకూర్చే చెక్‌పోస్టుల నుంచి గతం కంటే ఆదాయం క్రమంగా తగ్గుతోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు రూ.22 కోట్లు వచ్చింది. వార్షిక లక్ష్యం రూ.30.11 కోట్లు కాగా ఇప్పటి వరకు 9 నెలల కాలంలో కేవలం 58 శాతం మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలిగారు. ఈ నేపథ్యంలో కెమెరాలను ఏర్పాటు చేస్తే అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

సుంకటరేవు డే అండ్ నైట్ కబడ్డీ పోటీల జట్లతో రైజింగ్ స్టార్స్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు

కబడ్డీ పోటీల విజేత రామన్నపాలెం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవు గ్రామంలో రైజింగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో రామన్నపాలెం జట్టు విజేతగా నిలి చింది. ద్వితీయ స్థానాన్ని శ్రీ మహాలక్ష్మి టీం కైవసం చేసుకుంది. మూడో స్థానంలో సుంకట రేవు, నాలుగో స్థానంలో పెదవలసల నిలిచింది. జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా ఉత్కంఠగా జరిగిన ఈ పోటీల్లో 18 జట్లు పాల్గొనగా రెండు రోజులు పాటు డే అండ్ నైట్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలేకురు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, స్థానిక రైజింగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు పవన్, రాజేశ్వరి, తనూజ్, కాకినాడకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీలు నిర్వహించారు.



కురుక్షేత్ర నాటకంలో ఓ సన్నివేశం

కళ్లకు కట్టిన 'కురుక్షేత్రం'

ప్రజాశక్తి -ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో 86వ గౌరీ శంకర వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి ప్రదర్శించిన కురుక్షేత్రం పౌరాణిక నాటకం పలువురిని అలరించింది. తొలుత ధర్మవరం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద నత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలూ గించాయి. కురుక్షేత్రం నాటకంలో ఒకటో కృష్ణునిగా కిలారి లక్ష్మి, రెండో కృష్ణునిగా ఎ.కోటేశ్వరరావు, దుర్యోధనునిగా ఆసంట బాలాజీ నాయుడు, కర్ణునిగా డి.ఎస్.పి.రావు, ధర్మరాజుగా బలిజేపల్లి అంజిరెడ్డి, భీమునిగా ఆచారి, దృతరాష్ట్రునిగా జీవి రామరాజు, సహదేవునిగా మార్కండేయులు నటించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. ఎవరికీ అసౌకర్యం కలుగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకున్నారు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు నాటకాన్ని ఆద్యంతం వీక్షించారు.

తాళ్లరేవులో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న కుడిపూడి శివన్నారాయణ

కాజులూరు మండలం అయితపూడిలో చీరలు పంచి పెడుతున్న కొల్లు వెంకటేశ్వరరావు

ప్రతి ఇంటా పండుగే..

1000 మందికి కుడుపూడి చీరలు పంపిణీ

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని వెయ్యి మంది నిరుపేదలకు, వృద్ధులకు ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ స్వగృహంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందరికీ భోజనాలు ఏర్పాటు చేసి అనంతరం చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, పి.మల్లవరం ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, ఎంపిటిసి దున్న రాంబాబు, మందపల్లి నాగమ్మ, దడాల సువర్ణలత, ఆనాల భాస్కర్, బల్ల బేబీ, మట్టపర్తి తులసి, కావూరి బుజ్జి,బల్ల ప్రసాద్, గుత్తుల రాము, శీలం శ్రీనివాస్, కుడుపూడి శ్రీనివాస్, శివన్నారా యణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

600 మందికి దుస్తులు పంపిణీ

కాజులూరు ప్రతి పేద ప్రజల గహంలో సంక్రాంతి పండగ జరుపుకోవాలని కొల్లు వెంకన్న ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. సంక్రాంతి పండగ ప్రతి పేద ప్రజల గహంలో జరుపుకోవాలని గ్రామంలో 600 మంది వద్ధులకు దుప్పట్లు చీరలు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేశ్వ ర రావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రజలు కూడా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని లక్ష్యంతో గ్రామంలో ఉన్న పేద ప్రజలందరికీ చీరలు దుప్పట్లు పంచిపెడు తున్నామ న్నారు. కార్యక్రమంలో కొల్లు వరలక్ష్మి, రవితేజ, వెంకట చైతన్య కష్ణ, శృతి, వేద, పంపన వెంకటేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

సామర్లకోట రూరల్ సంక్రాంతి సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతీ ఏటా మాదిరిగా స్థానిక ఉప్పు సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది పేదలకు నిర్వాహకులు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పేదలకు వస్త దానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పు కోదండ రామయ్య, ట్రస్ట్ కుటుంబ సభ్యులు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

సామర్లకోటలో ఉప్పు వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రదానం

మద్యం స్వాధీనం : యువకుడు పరార్

ప్రజాశక్తి - కాజులూరు

యానం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనాన్ని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తాళ్లరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్రాంచ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. వెంకట భవాని తెలిపారు. సోమవారం కాజులూరు మండలం గోప్పిరేవు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా యానం నుండి 70 బాటిల్లను స్పెండర్ మోటార్ సైకిల్‌పై తీసుకొస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నామని గ్రహించి మోటార్‌బైక్‌ను, బాటిళ్లను వదిలి యువకుడు పరారైనట్లు ఆమె తెలిపారు. వాహన నెంబరు ఆధారంగా యువకుడిని పట్టుకుంటామని ఆమె తెలియ జేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

Before The Deputy Registrar of Chits /Arbitrator :: Kakinada (Application for reference of a Dispute to Arbitration)
A.A.C.F.No. 302 of 2021
Between:
Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd No. U65992 AP 2019 PTC 065377) rep by its Managing Director /Foreman Sri Chavali Sri Rama Krishna of Peddapuram
...Petitioner /Disputant
AND
Kallakuri Satyananda Murthy and three others *...Opponents*
1) Kallakuri Satyananda Murthy, S/o. Bhogaraju, aged 40 Years, Business, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.
2) Kallakuri Lakshmi Santhoshi, W/o. Satyananda Murthy, aged 35Years, Housewife, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.
పై నెంబరు దావాలో డిస్పూటంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.38,763/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అప్పొనెంట్స్ నెం. 1 మరియు 2 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీన వాయిదా అయియున్నది. పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది.24-01-2023వ తేదీన ఉదయం గం॥ 11:00 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.
(By Order of Deputy Registrar of Chits)
Kakinada, **Dy.REGISTARR OF CHITS**
16-1-23. Kakinada

రూ. 5 లక్షలు అందజేస్తున్న కొత్తపేట ఎమ్‌ఎల్ఎ చిర్ల

తెప్ప ఉత్సవానికి విరాళం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి తెప్పోత్సవం శని, ఆదివారాలో ప్రధాన అర్చకులు ముకుందేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తపేట ఎమ్ఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గి రెడ్డి ప్రతి ఏటా జరిగే అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనం, తెప్పోత్సవం వేడుకలు శాశ్వతంగా జరిపించాలని రూ.5 లక్షలు విరాళంగా అందజేశారు. మండపేట ఎమ్ఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావులు స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని కరిచర్లగూడెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మతి చెందినట్లు గోపాలపురం ఎస్ఐ కె.రామకష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన జి.శ్రీనివాస్(42) ఆటో నడుపుతూ ఉంటాడు. అయితే ఆదివారం సాయంత్రం ఆటో మీద జగన్నాథపురం గ్రామానికి శవపేటిక తీసుకువెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వస్తున్న సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించే సమయంలో ఆటో బోల్తా పడింది. ఆ ప్రమాదంలో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని స్థానికులు గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అత్యవసర వాహనంలో రాజమహేంద్రవరం తరలిస్తుండగా మార్గమధ్యలో బహిర్భూమికి అని వాహనం దిగి ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే మతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుని హత్య

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ధవళేశ్వరం గ్రామం లోని మురళీకృష్ణ థియేటర సమీపంలో కంచర లైన్‌కు చెందిన అండబోయిన రాజేష్(28)ను సోమవారం హత్యకు గురయ్యాడు. సిఐ కె.మంగాదేవి తెలిపిన వివరాల మేరకు అండబోయిన రాజేష్‌ను ఓ మైనర్ పదునైన చాకుతో రెండు సార్లు బలంగా పొడిచి పారిపోయాడని తెలపారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే అంబులెన్స్‌కు సమచారం ఇచ్చారు. అంబులెన్స్ వచ్చేసరికే పరిస్థితి విషమించడంతో రాజేష్ మృతి చెందాడు. మైనర్ వివరాలు సేకరించామని, అతని కోసం గాలిస్తున్నామని సిఐ తెలిపారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

అండబోయినరాజేష్(ఫైల్)

శిథిలావస్థకు ఆలమూరు సబ్‌జైల్

శిథిలావస్థకు చేరిన సబ్ జైలు ప్రధాన గేటు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటైన ఈ ఆలమూరు సబ్ జైలు దాని ప్రహరి, ప్రధాన గేట్లు ఆలనా పాలనా లేక నాటి వైభవాన్ని కోల్పోయి శిథిలావస్థకు చేరుకుంది. దీనికి తోడు జైలు ప్రాంగణంలో తుప్పలు పెరిగి పాములకు, వివిధ రకాల కీటకాదులకు నిలయంగా మారి దరి చేరాలంటే భయపడి పోతున్నారు. ఈ సబ్ జైల్ ప్రాంతంలో సాయంత్రం అయితే చుట్టుపక్కల విధులు నిర్వహించే ఉద్యోగులు సైతం రహదారి వెంట వెళ్లేందుకు బెంబేలెత్తిపోతున్నారు.

కొంతమంది న్యాయవాదులు ముందుకు వచ్చి గత టిడిపి ప్రభుత్వ హయాంలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన అప్పటి హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప దష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పునరుద్ధరణకు వినతి కూడా అందజేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారాయి గాని ఎటు వంటి చర్యలు చేపట్టలేదని న్యాయవాదులు అంటున్నారు. స్థానికంగా కోర్టులు అందుబాటులో ఉన్న నేపథ్యంలో సబ్ జైలు ఉండటం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అంతేకాకుండా నిందితులకు సమయానికి కస్టడీకి తీసుకోవడంలోనూ, బెయిల్ మంజూరు చేసిన తర్వాత సమయానికి రిలీజ్ చేయడానికి ఎంతో అనుకూలమం. ఆలమూరు న్యాయవాదుల అభిప్రాయ వెల్లడిలో మాత్రం స్థానికంగా జైలు అందుబాటులో ఉంటే కోర్టు సమయానికి నిందితులను వేగంగా ప్రొడ్యూస్ చేయడానికి ఎంతో అనువుగా ఉంటుందని న్యాయవాదుల అభిప్రాయం. ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు సబ్ జైల్ తమకు గతంలో ఎంతగానో విశిష్ట సేవలను అందించిందన్నారు. ఇప్పటికయినా సబ్ జైల్ మీద సంబంధిత అధికారులు దష్టి సారించి, జైలు పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా చొరవ తీసుకోవాలని ఆలమూరు వాసులు కోరుతున్నారు.

భారీ వృక్షాలతో సబ్ జైలు

Before The Deputy Registrar of Chits /Arbitrator :: Kakinada (Application for reference of a Dispute to Arbitration)
A.A.C.F.No. 300 of 2021
Between:
Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd No. U65992 AP 2019 PTC 065377) rep by its Managing Director /Foreman Sri Chavali Sri Rama Krishna of Peddapuram
...Petitioner /Disputant
AND
Kallakuri Satyananda Murthy and three others *...Opponents*
1) Kallakuri Satyananda Murthy, S/o. Bhogaraju, aged 40 Years, Business, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.
2) Kallakuri Lakshmi Santhoshi, W/o. Satyananda Murthy, aged 35Years, Housewife, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.
పై నెంబరు దావాలో డిస్పూటంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.33,902/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అప్పొనెంట్స్ నెం. 1 మరియు 2 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీన వాయిదా అయియున్నది. పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది.24-01-2023వ తేదీన ఉదయం గం॥ 11:00 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.
(By Order of Deputy Registrar of Chits)
Kakinada, **Dy.REGISTARR OF CHITS**
16-1-23. Kakinada

Before The Deputy Registrar of Chits /Arbitrator :: Kakinada (Application for reference of a Dispute to Arbitration)
A.A.C.F.No. 299 of 2021
Between:
Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd No. U65992 AP 2019 PTC 065377) rep by its Managing Director /Foreman Sri Chavali Sri Rama Krishna of Peddapuram
...Petitioner /Disputant
AND
Kallakuri Satyananda Murthy and three others
...Opponents
1) Kallakuri Satyananda Murthy, S/o. Bhogaraju, aged 40 Years, Business, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.
పై నెంబరు దావాలో డిస్పూటంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.2,98,309/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అప్పొనెంట్స్ నెం. 1 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీన వాయిదా అయియున్నది. పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది.24-01-2023వ తేదీన ఉదయం గం॥ 11:00 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.
(By Order of Deputy Registrar of Chits)
Kakinada, **Dy.REGISTARR OF CHITS**
16-1-23. Kakinada